నిజామాబాద్ | కామారెడ్డి
వార్త

# దొంగలు విదేశాలకు.. చౌకిదార్లు నిద్రలోకి

- రూ.19లక్షల కోట్ల రుణాల మాఫీ సిగ్గుచేటు
- పాలు, పెరుగుపై పన్ను దారుణం
- తెలంగాణకై చంద్రబాబు తహ తహ
- తెలంగాణ చంద్రుడు కేసీఆర్ మాత్రమే
- నేటి రైతు ధర్నాకు తరలిరండి
- కేంద్రంపై నిప్పులు చెరిగిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- బిజెపిపై మండిపడ్డ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, ప్రభాత వార్త**

పాలు, పెరుగు ఉత్పత్తులపై జీఎస్టీ వేస్తూ, కార్పొరేట్ సంస్థలు తీసుకున్న రూ.19 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేయడం దుర్మార్గమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండి పడ్డారు. నిజామాబాద్ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురు వారం విలేకరులతో మాట్లాడారు. విదేశాల నుంచి నల్లధనం తెస్తానన్న ప్రధాని మోడీ ఇంకా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రైతుల అప్పులను వడ్డీతో వసూలు చేస్తున్న దుర్మార్గ కేంద్రాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. దేశ సంపద విదేశాలకు తరలుతుంటే జిమ్మీదార్లు, చౌకీదారులమని చెప్పుకునే బిజెపి నేతలు నిద్రపోతున్నారానని ఎద్దేవా చేశారు. బీజేపీ రైతు వ్యతి రేక పార్టీ అనేది ఇప్పటికే రుజువైందన్నారు. పంజాబ్ ఎన్నికల్లో క్షమాపణలు చెప్పాల్సిన దౌర్భా గ్యం మోడీకి ఎందుకు వచ్చి ందని ప్రశ్నించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద తెలంగాణలో నిర్మి స్తున్న కల్లాల నిధులను వెనక్కి ఇవ్వాలని కోరడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. అందు కే రైతు వ్యతిరేక బీజేపీకి వ్యతి రేకంగా శుక్రవారం చేపట్టే రైతు ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతుల, ప్రజల సంక్షేమ కోసం పనిచేసే పార్టీ కోసం దేశ జనం ఎదురుచూస్తున్నారని చెప్పారు. చుక్కలు ఎనున్న చంద్రుడు ఒక్కడే అన్నట్లు తెలంగాణలో కేసీఆర్ ఒక్కడే చంద్రుడిని పొగి డారు. టిడిపి రాజకీయాలు తెలంగాణలో చెల్లవని వ్యాఖ్యా నించారు. తెలంగాణ బాగును కోరని చంద్రబాబును, తెలం గాణ ప్రజలెప్పుడో రిజెక్ట్ చేసారని ఎద్దేవా చేశారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ...ఉపాధి హామీ పథకం కింద రైతులు కల్లాలు కట్టుకుంటే డబ్బులు వాపస్ ఇవ్వాలని కేంద్రం ఆదేశించడం దుర్మార్గమని, బీజేపీకి బుద్ధి చెప్పాల్సిన రోజులు వచ్చాయన్నారు. బీజేపీ పాలిత చేపలను ఆరబెట్టే కల్లాల నిర్మా ణానికి నరేగా నిధులు ఇచ్చారని, కేంద్ర ద్వందనీతి సరి కాదన్నారు. తెలంగాణలో ప్రతి గ్రామం నుంచి ధాన్యం కొను గోలు చేస్తున్న ఘనత తమదేనన్నారు. రైతుల సంక్షేమం కోసం ఇప్పటికే రూ.3లక్షల కోట్లు ఖర్చు చేయడం గర్వ కారణమన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం (నేడు) నిజామాబాద్ ధర్నా చౌక్ లో తలపెట్టిన రైతు మహా ధర్నా కు రైతులు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని మంత్రి పిలుపునిచ్చారు. బీజేపీ నేతలు తెలంగాణకు పట్టిన చీడ పురుగులని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విమ ర్శించారు. కేసీఆర్ ఫ్యామిలీ పై అనవసర విమర్శలు ఆరో పణలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి బిజెపి నేతలైన బండి సంజయ్, అరవింద్ లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈడీ దాడులు, కేసులకు భయపడే ప్రశ్నేలేదని, ఎర్రకోటపై బీఆర్ ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. డ్రగ్స్ టెస్టులకు అందరి వెంట్రుకలు ఇస్తామని, కేసీఆర్ తో పెట్టు కుంటే మాడి మసైపోతారని హెచ్చరించారు. అన్ని సర్వేలు బి ఆర్ ఎస్ వైపే ఉన్నాయని, వచ్చే ఎన్నికల్లో వంద సీట్లు ఖాయమని జోస్యం చెప్పారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మలేషియాలో చిక్కుకున్న నిజామాబాద్ వాసి

### కోటపాటిని ఆశ్రయించిన కుటుంబ సభ్యులు

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**



నిజామాబాద్ పట్టణవాసి తాటి గొల్ల ప్రవీణ్ కుమార్ (41) గత ఏప్రిల్ నెలలో 20 రోజుల విజిట్ వీసాపై ఏజెంట్ మాటలు నమ్మి మలేషియా దేశంలోని కౌలాలంపూర్ కు వెళ్లి అక్కడ ఉద్యోగం లేక ఇండియాకు తిరిగి రాలేక తిప్పలు పడుతున్నాడు. అక్కడ సుమారుగా 8 నెలల నుండి సందర్శక వీసా మీద ఉండడంతో అక్కడి చట్టాల ప్రకారం లక్షలాది రూపా యలు పెనాల్టీ కట్టలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. పంపిన ఏజెంట్ ముఖం చాటేయడంతో ప్రవీణ్ భార్య మనోరమ ఆర్మూర్ లోని "ప్రవాస భారతీయుల హక్కులు సం క్షేమ వేదిక " అధ్యక్షులు కోటపాటి నరసింహానాయుడును కలిసి తన భర్తను ఏవి ధం గానైనా ఇంటికి రప్పించి తన కుటుంబాన్ని కాపాడాల్సిందిగా పేర్కొన్నది. కోటపాటి వెం టనే స్పందించి మలేషియాల్లో తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ గౌడ్‌ను సం ప్రదించి ప్రవీణ్ కుమార్ ను ఇండియాకు పంపడానికి ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు.

## హాకీ క్రీడాకారిణిలకు దుస్తుల పంపిణీ



**సిరికొండ,ప్రభాతవార్త**

ఈనెల 24, 25, 26 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికలహాకి నిజామాబాద్ జట్టుకు ఎంపికైన క్రీడాకారిని లకు గురువారం రోజున ఫరీద్ పేట్ గ్రామానికి చెందిన సంతోష్ రెడ్డి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు నాగేష్ మాట్లాడుతూ జిల్లా హాకీ సబ్ జూనియర్ జట్టుకు క్రీడా దుస్తులు అందజేయడం గర్వకారణమని తెలంగాణ హాకీ అకాడమీ ఆదేశాల మేరకు 24, 25 ,26 తేదీలలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్, నాదర్గుల్, రంగారెడ్డి జిల్లాలలో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల హాకీ టోర్నమెంట్ నిర్వహించారని ,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా యొక్క ఎంపికలు ఈనెల 16వ తేదీన ఆర్మూరులోని మినీ స్టేడియంలో నిర్వహించారని, ఇందులో 22 మంది క్రీడాకారుల రాబబుల్స్ కి ఎంపిక చేయడం జరిగిందని, ఈనెల 17వ తేదీ నుండి 23వ తేదీ వరకు మండలంలోని తూంపల్లి హైస్కూల్లో హాకీ కోచింగ్ క్యాంప్ నిర్వహించి తుది 18 మంది క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ జట్టుకు కోచ్ మేనేజర్లుగా సడాక నాగేష్, నాయకోటి శ్రీనివాస్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఆకి అసోసియేషన్ అధ్యక్షులు విశాఖ గంగారెడ్డి ,సెక్రటరీ రమణ, ట్రెజరర్ సురేందర్, ఉపాధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి, సంతోష్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ



**సిరికొండ,ప్రభాతవార్త**

మండలంలోని కొండూరు గ్రామ పరిధిలోని పీసరగుట్ట తాండ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో గురువారం రోజున స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ తిరుపతి నాయక్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు పేద, గొప్ప, అనే తారతమ్యం లేకుండా అందరూ సమానం అనే నినాదంతో, ప్రభుత్వం అందర్నీ సమానంగా చూస్తుందని, అందుకోసమే ఈ ఏకరూప దుస్తులు ప్రభుత్వము అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భోజన్న, నవనీత ,అంగన్వాడి కార్యకర్త సరోజ ,వినాయక్ నాయక్, యూత్ సభ్యులు, తండా నాయకులు, యువకులు పాల్గొన్నారు.


## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**గాంధారి, ప్రభాతవార్త**

గాంధారి మండల కేంద్రానికి చెందిన మామ్మాయి సాయిలు(38) సంవత్సరాలు. ద్విచక్ర వాహనం అదుపుతప్పి చనిపోయిన విషయం తెలుసుకొని మమ్మాయి సాయిలు కుటుంబాన్ని పరామర్శించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్. మమ్మాయి సాయిలు గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబ సభ్యులకు తన ప్రగడ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాంధారి సర్పంచ్ సంజీవ్ యాదవ్, జడ్పిటిసి శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ చెర్మెన్



**డొంకేశ్వర్ ప్రభాతవార్త**

డొంకేశ్వర్ మండలంలోని దత్తాపూర్ గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ చెర్మెన్ సుంకరి బొర్రన్న కుటుంబాన్ని జడ్పీ చేర్మెన్ విట్టల్ రావు పరామర్శించారు.ఇటీవల కొన్ని రోజుల క్రితం సుంకరి బొర్రన్న తమ్ముడి కుమారుడు విధిష్ వయస్సు 2 సంవత్సరాలు మరణించడం జరిగింది వారి కుటుంబన్నీ జడ్పీ చేర్మెన్ విట్టల్ రావు పరామర్శించి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలిపారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్ జడ్పీటీసీ ఎర్రం యమునా ముత్యం,మాజీ సర్పంచ్ నారగౌడ్,నందిపేట ఉప సర్పంచ్ భరత్,సుంకరి రాజేశ్వర్, మాజారోద్దీన్,మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

## 9వ రోజుకు చేరిన సివిల్ సప్లై హమాలీల సమ్మె



**బాన్సువాడ డిసెంబర్ 22 ప్రభాతవార్త**

సివిల్ సప్లై హమాలీల సమ్మె గురువారం నాటికి 9వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బాన్సువాడ డివిజన్ కన్వీనర్ డి శంకర్ మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీలు ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. తమ డిమాండ్లను పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగిస్తామని ఆయన తెలిపారు .ఈ సమ్మెలో పి సాయిలు, జే భూమయ్య, జి సాయిలు, లక్ష్మి, ధర్మం, షాబుద్దీన్, హనుమాన్లు, రాపర్తి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయీ సబ్ జూనియర్ వాలీబాల్ పోటీల్లో బియన్ ఫౌండేషన్ జట్టుకు తృతియ స్థానం

**కమ్మర్‌పల్లి, ప్రభాతవార్త**

కమ్మర్‌పల్లీ మండలం నాగేపుర్ గ్రామంలో మంగళ వారం జరిగినా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్తాయి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీల్లో బామన్ నాయక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ జట్టు తృతీయా స్థానం పొందినట్లు, ఫౌండేషన్ ఛైర్మెన్ గుగలోత్ సురేందర్, అధ్యక్షురాలు సెవంతా రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. బాలుర విభాగంలో 44జట్లు పాల్గొన్న పోటీల్లో ఉదయ్ కిరణ్, ఇర్ఫాన్, సాయికృష్ణ, అభిలాస్, జై సింగ్ జగదీష్, రాజ్ కుమార్, నిత్యానంద్, శేఖర్, లు అద్భుతంగా రాణించి జట్టుకు తృతీయా స్థానం వచ్చేలా క్రీడను ప్రదర్శించినట్లు ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. గెలుపొందిన జట్టుకు మండల నాయకులు తదితరులు అభినందించారు.




## సీయోను చర్చ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు


**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**



ఆర్మూర్ మండలం పెర్కిట్, చేపూర్, పడగల్ గ్రామంలో గురు వారం రోజు సీయోను చర్చ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ క్యారి యర్ వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్య క్రమంలో పిల్లలు ప్రత్యేకమైన స్కిట్ చేసి ఏసుక్రీస్తు పుట్టిన రోజు సంద ర్భమును ఈ స్కిట్లులో ప్రత్యేకంగా చూపించారు. ఏసుక్రీస్తు పుట్టుక గొప్పతనాన్ని కళ్ళకు కట్టినట్టుగా స్కిట్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకమైన పాటలతో, ఏసు క్రీస్తును ఆరాధించారు. ప్రత్యేకమైన ఆరాధనలో పాస్టర్ పౌల్ , సతీమణి రేఖ , సంఘసావాసులు సభ్యులు లావణ్య, సుమతి ,రేచల్, ఆవిలా, కృపారాణి, వినయ్, డేవిడ్ ,వినీత్, ఇశ్రాయిల్ ,వినోద్ ,రంజిత్ ఇలా సంఘ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇందల్వాయి మండలంలో రాజకీయం రసవత్తరం..?

- మారుతున్న రాజకీయ పరిణామాలతో సతమతం..?
- బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలలో నాయకుల సమన్వయ లోపం..!
- వివిధ పార్టీలలో ఎవరికి వారే రారాజుగా చలామణి
- అధినాయకుల అండదండలతోనే ఈ తతంగం



**ప్రభాతవార్త, ఇందల్వాయి:**

ఇందల్వాయి మండలంలోని రోజు రోజుకు మారుతున్న రాజ కీయ పరిణామాలతో నాయకులలో ఆందోళనలు నెలకొనే పరిస్థితులు మెండుగా ఉన్నాయని రాజకీయ అనుభవ విశ్లే షకులు చర్చించుకుంటున్నారు.ఏ పార్టీ వారు.. ఏ పార్టీని వీడి ఏ పార్టీలోకి చేరుతారోనని రాజకీయ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ఇందల్వాయి మండలంలో టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్,పార్టీలలో సీనియర్ నాయకులు నుండి క్రింది స్తాయి కార్యకర్తల వరకు సమన్వయ లోపం లేకనే కొందరు నాయకులు అసంతృప్తులుగా ఉన్నట్లు సమాచారం. ఎప్పుడు ఏ క్షణంలో.. ఏ పార్టీని వీడి.. ఏ పార్టీలలో చేరుతారోనని ఎవరికి అంతుపట్టడం లేదు.మరోపక్క వివిధ పార్టీలలో ఆది నాయకుల దగ్గర అండ దండాలు ఉన్నాయో వారే రారాజులుగా చలామణిగా అవుతున్నారని వివిధ పార్టీల నాయ కులు కార్యకర్తలు నుండి పెద్ద మొత్తంలో విమర్శలు ఉన్నాయని వినికిడి.

## విద్యార్థి జీవితంలో గణితంపై పట్టు కీలకం

### ఎంపీఓ, ఇంచార్జ్ ఎంపీడీవో లక్ష్మి ప్రసాద్

**సిరికొండ, ప్రభాతవార్త**



గణిత శాస్త్రం మేధావి, గణాంకాల మాంత్రికులు, సిద్ధాంతాల సృష్టికర్త, గణిత ఫార్ములాల గాడ్ ఫాదర్, శ్రీనివాస రామానుజన్ 135వ జయంతిని పురస్కరించుకొని గురువారం రోజు జరుపుకునే జాతీయ గణిత దినోత్సవానికి ఎంపీవో, ఇన్చార్జ్ ఎంపీడీవో లక్ష్మీప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ రావుట్ల నర్సయ్యతో కలిసి ఎంపిడిఓ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ గణితం అనేది నిత్యజీవితంలో ప్రధానమైనదని, స్థితిగతులను, ప్రామాణికాలుగా, అంచనా వేసేది విద్యార్థి జీవితంలో కీలకమైన మార్పు ,గణితం పై ఉన్న పట్టు వలననే సాధ్యమవుతుందన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజల దశ,దిశను స్థాయిలకు అతీతంగా భాష, వేష ,ప్రాంతాల వ్యత్యాసం లేకుండా ప్రస్ఫుటీకరించడంలో గణితం ప్రధానమైనది అన్నారు. గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు గణితం పైన నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గణిత ఉపాధ్యాయున్ని సన్మానించిన సర్పంచ్

**బాన్సువాడ డిసెంబర్ 22 ప్రభాతవార్త**

గణిత ఉపాధ్యాయుని గురువారం సన్మానించిన కోనాపూర్ గ్రామ సర్పంచ్ వెంకటరమణ. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గణిత దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనాపూర్ లో శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా గణిత శాస్త్రం బోధించే ఉపాధ్యాయులకు గ్రామ సర్పంచ్, ఎస్ఎంసి చైర్మన్ సన్మానం చేయడం జరిగింది. విద్యార్థులకు గణితశాస్త్రంలో బీసీ కాంపిటీషన్ నిర్వహించారు. పాఠశాల బృందం తరపున గణిత శాస్త్ర ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింగ్ రావు, రాజు , దుర్గారావు, అంజయ్య, రాజు, విజయలక్ష్మి, సౌజన్య, శైలజ, అఫ్రోజ్ చందర్, పాల్గొనడం జరిగింది.

# ఆయుర్వేద విజ్ఞాన పరిశోధన పరిషత్ దిశ నిర్దేశాలను అనుసరించి..

**గాంధారి, ప్రభాతవార్త**

ప్రభుత్వ వారి ఆయుష్ మంత్రిత్వ శాఖ కేంద్రీయ ఆయుర్వేద విజ్ఞాన పరిశోధనా పరిషత్ యొక్క దిశ నిర్దేశాలనను అనుసరించి ఈ రోజు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్, హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్ , గాంధారి, కామారెడ్డి జిల్లా నందు పోషణ వనముల యొక్క ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఇందులో భాగంగా 26 రకాల పండ్ల మొక్కలు అత్తి, ఇప్ప, ఈత, ఉసిరి, కరివేప, కొబ్బరి, ఖర్జూరము, చిన్న ఉసిరి, చింత, జామ, జీడిమామిడి, తాని, దానిమ్మ, నిమ్మ, నేరేడు, పనస , పొగడ, బాదమ్, బొప్పాయి, మామిడి, మారేడు, రామాఫలము , వాక్కాయ, వెలగ, సపోటా లను డాక్టర్ జి.పి. ప్రసాద్ అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్ చార్జి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ హైదరాబాద్ గాంధారి, కామారెడ్డి జిల్లా విద్యాలయంలో 125 మొక్కలు నాటడం జరిగింది. పోషకాహార మాసం నిర్వహించడంలో ఆయుష్ మంత్రిత్వ శాఖ మరియు గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ రెండింటి సహాయంతో ఈ రోజు కార్యక్రమం విజయవంతంగా నిర్వ హించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గాంధారి, కామారెడ్డి జిల్లా విద్యాలయ ప్రిన్సిపాల్ బి.అమర్‌సింగ్ , వైస్ ప్రిన్సిపాల్ ఆర్.సురేష్ , జూని



యర్ లెక్చరర్ పి.జ్యోష్న , మరియు పాఠశాలలోని అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు .మరియు సంస్థ యొక్క డాక్టర్ లంకా వెంకట శ్రీవాణి, సీనియర్ రీసెర్చ్ ఫెలో (ఆయుర్వేదం) కె. శ్రీనివాసరావు, లైబ్రేరియన్, జిరవిబాబు, ఫోటోగ్రాఫర్, పాల్గొన్నారు.ఈ యొక్క పండ్ల మొక్కలు సంగ్రహించడంలో తోడ్పడిన తెలం గాణ ప్రభుత్వ ఔషధ మొక్కల బోర్డు, అర్బన్ ఫారెస్ట్ నర్సరీ మరియు గ్రామీణ అభివృద్ధి సంస్థ నర్సరీ లకు సంస్థ ఇంచార్జ్ ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ ఖ్యాతిని నిలబెట్టిన మౌనిక

## అభినందించిన కలెక్టర్

**కామారెడ్డి ప్రభాతవార్త డిసెంబర్ 22**

దేశస్థాయిలో యూత్ పార్లమెంట్ కు జరిగిన ఎన్నికల్లో ఆర్కే విద్యార్థి మౌనిక ఆ పరీక్షలో పాసై యూత్ పార్లమెంటుకు సెలెక్ట్ కావడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. యూత్ పార్లమెంట్ కు సెలెక్ట్ అయిన ఆర్కే విద్యార్థి మౌనికను అభినందించి, ప్రశంసించారు. 25 డిసెంబర్ న భారత పార్లమెంట్ సెంట్రల్ హాల్లో జరగబోయే యూత్ పార్లమెంటు సమావేశంలో మాట్లాడడానికి ఆర్కే కళాశాల విద్యార్థిని కె. మౌనిక ఎంపిక అవ్వడం కామారెడ్డి జిల్లాకు గర్వకారణం అన్నారు. వివిధ దశల్లో కళాశాల, యూనివర్సిటీ, రాష్ట్ర, దేశస్థాయిలో జరిగిన ఎన్నకల కాంపిటీషన్లో ఉత్తీర్ణత సాధిస్తూ దేశవ్యాప్తంగా రాష్ట్రం నుంచి ఒకరు చొప్పున 25 మంది ఎంపికవగా, తెలంగాణ నుంచి ఆర్ కే కళాశాల నుండి కె. మౌనిక ఎంపికైందనీ, అనంతరం ఏర్పాటు చేసిన కాంపిటీషన్లో దేశవ్యాప్తంగా ఏడుగురిని మాత్రమే ఎంపిక చేయగా, మూడవ స్థానంలో నిలిచిన మౌనిక తెలంగాణ ఖ్యాతిని నిలబెట్టిందని కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా కే.మౌనికను వారి తల్లిదండ్రులని, ప్రోత్సహిస్తున్నటువంటి ఆర్కే కళాశాల సీఈవో జైపాల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్స్, అధ్యాపకులను ఎంతో అభినందించారు. ఈనెల 25న ఆమె విజయం సాధించి రాష్ట్ర ఖ్యాతిని పెంచాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా



ఆర్కే కళాశాలల సీఈవో జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్కే కళాశాల కేవలం విద్యార్థులను చదువులోనే కాకుండా ఆటలు, ఇతర సాంస్కృతిక వివిధ కాంపిటీషన్స్, పోటీ పరీక్షల్లో కూడా వెన్ను తట్టి ప్రోత్సహించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వాళ్ళు రాణించేలా కృషి చేస్తుందని తెలియజేశారు. అదే విధంగా అడిషనల్ కలెక్టర్లు, అడిషనల్ ఎస్పీ, కళాశాల ప్రిన్సిపల్స్ తదితరులు మౌనికను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ కే –సిఇఓ డాక్టర్ జైపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ దత్తాత్రి, డీన్ నవీన్ కుమార్, ప్రిన్సిపల్స్ సైదయ్య, గోవర్ధన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్స్ గంగాధర్, ప్రభాకర్,బాలు, రవి, శ్రీధర్, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇతరులు పాల్గొన్నారు.

# ముగిసిన అఖండ హరినామ సప్తహ





**మద్నూర్ ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం తడి హిప్పరగా గ్రామంలో వారం రోజులపాటు అఖండ హరినామ సప్త అంగరంగ వైభవంగా కొనసాగింది నేడు ముగింపు సందర్భంగా కిషన్ బార్ బడే మహారాజ్ సప్త కార్యక్రమానికి హాజరై తన భజన పాటలతో కీర్తనలతో ప్రజలకు తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా అఖండ హరినామ సప్త దాదాపు 31 సంవత్సరాలు నుండి తడి హిప్పరగా గ్రామంలో నిర్వహించడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కిసాన్ బార్ బడే మహారాజ్ రావడం జరిగింది. మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు సప్త కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

నేడు సప్త చివరి రోజు సందర్భంగా అన్నదాన దాతలు తుకారం బస్వంత్ పాంచాల్ సుమన్ పాంచాలి నీల్ కంట్ పాంచాలి నలుగురు అన్నదమ్ముల ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది. సప్త కార్యక్రమంలో వైద్యనాథ్ మండిగీకర్, రాందాస్, రూస్ కేస్, అశోక్, గోపి పాంచాల్, మృదంగా కళాకారులు భజన కారులు గ్రామస్తులు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని సప్త ముగింపు విజయవంతం చేయడం జరిగింది.

# ఆర్మూర్‌లో భాగవత్ కథ పారాయణం

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ కళ్యాణం మండపంలో శుక్రవారం నుంచి ఈనెల 31వ తేదీ వరకు పరమపూజ్య పరమానంద్ జీ మహారాజ్ భగవత్ కథ పారాయణం చేస్తారని అయోధ్యకు చెందిన రామ్ బాలక్ దాస్ జీ మహారాజ్, సమాజ సేవకులు, నవనాథ సిద్దులగుట్ట డైరెక్టర్ బోబిడే గంగాకిషన్ చెప్పారు. ఆర్మూర్ లోని క్షత్రియ కళ్యాణమండపంలో గురువారం విలేకరులతో వారు మాట్లాడారు. పరమానంద్ జీమహారాజ్ ఆర్మూర్ పట్టణానికి రావడం రెండోసారన్నారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శ్రీ ధామ్, బృందావన్ కు చెందిన పరమానంద్ జీ ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు భాగవత్ కథ పారాయణం చేస్తారన్నారు. కావున భాగవత్ భక్తులు, కథ ప్రేమికులు ఈ పారాయణాన్ని విని మానవ జీవనమును సఫలీకృతం చేసుకోవాలన్నారు. మనసా, వాచా, కర్మణా అంత:కరణమును శుద్ధి చేసుకోవాలని కోరారు. ఆర్మూర్ పట్టణం



తోపాటు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పారాయణంలో పాల్గొనాలని వారు కోరారు.

# సర్వమత సామరస్యానికి ప్రతీక తెలంగాణ

- యేసు క్రీస్తు బోధనలు ప్రపంచానికే ఆదర్శనీయం
- క్రైస్త సోదరుల సంక్షేమానికి పలు ప్రభుత్వ పథకాలు
- మైనారిటీలకు పెరిగిన బడ్జెట్ కేటాయింపులు
- ఆర్మూర్‌లో క్రిస్టియన్ ఫంక్షన్ హాలుకు రూ.50లక్షలు
- నియోజకవర్గ ఫాస్టర్స్ అసోసియేషన్ బిల్డింగ్‌కు అదనంగా రూ.10లక్షలు





**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం సర్వమత సామరస్యానికి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ఆర్మూర్ పట్టణంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వేడుకలో జీవన్ రెడ్డి పాల్గొని క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు నూతన దుస్తులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ విందులో జీవన్ రెడ్డి స్వయంగా వడ్డించారు. అంతకు ముందు ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు బోధనలు ప్రపంచానికే ఆదర్శనీయమన్నారు. ప్రేమ, జాలి, దయ, కరుణ ప్రతి ఒక్కరిపై చూపించాలన్నది యేసుక్రీస్తు బోధనల సారాంశమన్నారు. అసూయ, ఈర్ష, ద్వేషాలకు దూరంగా ఉండాలని ఏసుక్రీస్తు బోధించారని ఆయన గుర్తుచేశారు. యేసు క్రీస్తు బోధనలు విశ్వశాంతికి దోహదం చేస్తున్నాయని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. క్రీస్తు చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరూ నడిచి విశ్వ శాంతికి పాటుపడాలని ఆయన ఉద్బోధించారు. దేశంలోనే సర్వ మతాలకు సమాన గౌరవం ఇస్తూ అన్ని మతాల వారి సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రైస్త సోదరుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నదన్నారు. మైనారిటీల సంక్షేమానికి, విద్య, ఉపాధి కోసం కావాల్సినంత డబ్బులు ఖర్చు పెడుతున్నదన్నారు. మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులు ఏఏటికాయేడు పెరుగుతూ వస్తున్నాయన్నారు. 2014–15 బడ్జెట్లో ఉమ్మడి రాష్ట్రంలో 23 జిల్లాలకు కలిపి మైనారిటీ సంక్షేమానికి కేవలం రూ.1,030 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రం వచ్చి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2015–16 బడ్జెట్‌లో రూ. 1,130 కోట్లు, 2016–17 సంవత్సరంలో రూ.1,204 కోట్లు, 2017–18 లో 1249.66 కోట్లు, 2018–19 లో రూ.2 వేల కోట్లు, 2019–20 బడ్జెట్‌లో రూ.2,004 కోట్లు, 2020–21లో రూ.1518.06 కోట్లు, 2021–22లో రూ.1,606.39 కోట్లు, 2022–23లో రూ. 1,728 కోట్లు కేటాయించినట్టు జీవన్ రెడ్డి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం రంజాన్, క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని ఆయన పేర్కొంటూ మరే రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ స్వయంగా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటున్నారన్నారు. రంజాన్, క్రిస్మస్ సందర్భంగా ప్రతీ సంవత్సరం రాష్ట్రంలోని నిరుపేద మైనారిటీ కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం దుస్తుల పంపిణీ చేపడుతున్నదన్నారు.. ఇందులో భాగంగా రెండు లక్షల మంది క్రిస్టియన్లకు, నాలుగు లక్షల మంది ముస్లింలకు దుస్తులు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అధికారికంగా ఇఫ్తార్ విందులను, క్రిస్మస్ విందులను ఏర్పాటు చేసి లౌకిక స్ఫూర్తిని చాటుకుంటున్నదని ఆయన తెలిపారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు చర్చిల నిర్మాణానికి కఠిన నిబంధనలుండేవని,తెలంగాణ ఏర్పాటయ్యాక మిగతా ప్రార్థనా స్థలాల నిర్మాణానికి ఇచ్చినట్టే, ప్రభుత్వం స్థానిక సంస్థల అనుమతితోనే చర్చిలను నిర్మించుకునే వీలును కల్పించిందన్నారు. మత సామరస్యానికి భంగం కలగకుండా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల ప్రశాంత వాతావరణంలో మనం ఉన్నామన్నారు. 'ఆర్మూర్ లో క్రిస్టియన్ ఫంక్షన్ హాలు నిర్మాణానికి పది కోట్ల రూపాయల విలువ గల భూమిని కేటాయించి రూ.50లక్షలు మంజూరు చేశాం. వచ్చే ఏడాది క్రిస్మస్ పండుగ నాటికి ఫంక్షన్ హాలు నిర్మాణం పూర్తయ్యేలా రేపే పనులు ప్రారంభించాలి. మామిడిపల్లిలో నిర్మించిన ఆర్మూర్ నియోజకవర్గ ఫాస్టర్స్ అసోసియేషన్ బిల్డింగ్ కు అదనంగా మరో రూ. 10లక్షలు మంజూరు చేశాం. మీ అందరికీ ముందుగానే నా హృదయ పూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు"అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు,ఎమ్మార్వో వేణు గౌడ్, వైస్ చైర్మన్ మున్ను, పట్టణాధ్యక్షులు పూజ నరేందర్, సీనియర్ నాయకులు రవి గౌడ్, పండిత్ ప్రేమ్, నియోజకవర్గ పాస్టర్లు, బిషప్ లు పాల్గొన్నారు.

## దోమ తెరల పంపిణీ



**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుడు కెప్టెన్ కరుణాకర్ రెడ్డి, కరుణన్న యువసేన సహకారంతో బోధన్ నియోజకవర్గంలో పిల్లలున్న కుటుంబాలకు దోమతెరల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం బోధన్ పట్టణంలో 9వ వార్డులోని 10సంవత్సరాల లోపు పిల్లలున్న కుటుంబాలకు దోమ తెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఫయాజోద్దీన్ మాట్లాడుతూ ప్రజలందరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి, ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాజా ఖలీల్, మజీద్ ఖాన్, అబ్బయ్య పాల్గొన్నారు.

## రామానుజన్ జయంతి వేడుకలు



**ఎర్గట్ల ప్రభాతవార్త డిసెంబర్ 22 :**

మండలంలోని తడపాకల్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో జాతీయ గణితశాస్త్ర దినోత్సవం సందర్భంగా ప్రముఖ గణిత శాస్త్ర మేధావి అయిన రామానుజన్ జయంతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి చిత్ర పటానికి పూలమాలతో సత్కరించటం జరిగింది. గణిత శాస్త్ర ఉపాధ్యాయినులు స్వప్న, విజయ అధ్వర్యంలో గణితానికి సంబంధించిన కృత్య ప్రదర్శన మరియు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు ఉపాధ్యాయులు రవీందర్,నాగప్ప, విజయలక్ష్మి, గంగాధర్, సుజాత, నరేందర్, ప్రవీణ్ పీఆర్టీయూ ప్రధానకార్యదర్శి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఒకరి మృతి

**మద్నూర్ ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మెనూర్ గ్రామ సమీపంలోని డోంగ్లీ రహదారిపై మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుండి కిందపడి ఫార్మాసిస్ట్ అక్కడికక్కడే మృతి చెందాడు . ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృతుడు మద్నూర్ కి చెందిన సొన్ కంబ్లె రమేష్(35) గా గుర్తించారు. మృతుడు డోంగ్లీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మాసిస్ట్‌గాపనిచేస్తున్నాడు. కుటుంబీకుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రభుత్వ విప్ సహకారంతో బోరు మోటర్ బిగింపు



**భిక్కనూర్, ప్రభాతవార్త:**

మండలంలోని కాచాపూర్ గ్రామంలో గురువారం స్థానిక సర్పంచ్ బైండ్ల సులోచన సుదర్శన్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఇటీవల బోరు వేయగా, బోరుకు సంబంధించిన బోరు మోటర్ ను బిగించి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నిధుల ద్వారా బోరు మోటర్ బిగించడం జరిగిందని, గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిష్టా గౌడ్,మాజి ఎంపీపీ బైండ్ల సుదర్శన్, ఉప సర్పంచ్ సిద్ధ గౌడ్, మాజీ సర్పంచులు, మాజీ చైర్మన్లు, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**నస్రుల్లాబాద్ డిసెంబర్( 22) (ప్రభాతవార్త)**

నస్రుల్లాబాద్ మండల పరిధిలో నేమ్లి గ్రామ శివారులోని సాయిబాబా ఆలయంలో గురువారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు దర్శనం కల్పించారు. మధ్యాహ్నం 12 గంటలకు హారతి భజనలు పాటలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు ఉదయం నడుచుకుంటూ సాయిబాబా ఆలయంలో చేరారు. భక్తులు మొక్కిన ముక్కులను చెల్లించుకున్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## మాతమ్మ ఆలయ పునర్నిర్మాణానికి మార్కెట్ కమిటీ డైరెక్టర్ విరాళం

**భిక్కనూర్, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్థానిక గిద్ద హరిజనవాడ కాలనీలో నిర్మిస్తున్న మాతమ్మ ఆలయ పునర్నిర్మాణానికి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పురాం రాజమౌళి 5 వేల రూపాయల విరాళాన్ని గురువారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పురాం రాజమౌళిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాతమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# లిల్లీపుట్ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ పట్టణంలో లిల్లీపుట్ పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులందరూ గణితానికి సంబంధించిన చార్టులు, ఎక్స్పరిమెంట్స్, సులువైన పద్ధతిలో గణిత బోధనకు సంబంధించిన(టియల్‌యం)లలో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ జాతీయ గణిత దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న దేశవ్యాప్తంగా జరుపుకుంటారు అని,గణిత శాస్త్రవేత్త అయిన శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా ఈ జాతీయ దినోత్సవం జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు. శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో 3900 కంటే ఎక్కువ సమీకరణలను ఎన్నో పుస్తకాలను రచించారు. ఈయన 125వ పుట్టినరోజు 2012న అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రిన్సిపల్ దాస్ , గణిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణితం పట్ల విద్యార్థులు మక్కువ చూపాలి

**రెంజల్ ప్రభాత వార్త డిసెంబర్ 22 :**
విద్యార్థినీ, విద్యార్థులు గణితం పట్ల మక్కువ చూపి, విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరవచ్చని ప్రిన్సిపల్ బలరాం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని, శ్రీ రామనుజన్ శ్రీనివాస్ రావు జన్మదిన సందర్భంగా పాఠ శాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, గణితంలో ఆయన చేసినటు వంటి సూత్రాలను, విద్యార్థులు వివిధ రూపాలలో ప్రదర్శనను చేపట్టారు. గణితం పై విద్యార్థులకు రంగోలి, క్విజ్ పోటీలు, గణితం పై ప్రాజెక్టు ఇతర అంశాలపై విద్యార్థులకు పోటీలను నిర్వహించి, గెలు పొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ యం. నాగరాజు, గణితం ఉపాధ్యాయులు సుష్మ, సురేష్, గీత, ఉపా ధ్యాయులు అయేషా, సంతోష్, శ్రీనివాస్, సంతోష్ కాపాడే, జైనుల్, జ్యోతి, దాము,



సౌమ్య, ఇర్ఫాన్, రవి, ప్రవీణ్, జరీనా బేగం,మయూరి, ఆంజనేయులు, భాను, శ్యామల, శాంతి, విద్యార్థులు ఉన్నారు.

# ఎమ్మెల్యే పదవి కోసం కాదు పార్టీ కోసం పనిచేస్తున్నాం

## బీజేపీ నాయకులు మేడపాటి, మోహన్ రెడ్డి

**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**
ఎమ్మెల్యే పదవి కోసం కాదని పార్టీ కోసం పనిచేస్తున్నామని బోధన్ నియోజకవర్గ సీనియర్ నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి లు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే టికెట్ ఎవరికిచ్చిన గెలుపు కోసం కష్టపడి పనిచేసి కమలం వికసింప జేస్తామన్నారు. గురువారం బోధన్ పట్టణం రాకాసిపేట్ లో జనంతోనే మనం గడప గడపకు బీజేపీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మేడపాటి, మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల అరాచక పాలన కొనసా గుతుందన్నారు.సబ్బండ వర్గాలను మోసం చేస్తూ కల్వకుంట్ల కుటుంబం మాత్రమే రాజాభోగాలను అనుభవిస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ తోనే సాధ్యమని తెలిపారు. తెలంగాణ లో జరుగుతున్న అరాచకపాలన, కేసీఆర్ నియంతృత్వ పోకడలను ఎండగడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. బోధన్ నియోజకవర్గ పరిధిలోని నవిపేట్, రెంజల్, ఎడపల్లి, బోధన్ మండలాలతో పాటు పట్టణంలో ఎక్కడ చూసిన అభివృద్ధి కనబడడం లేదని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు అందిస్తున్నామని



అబద్దాలు చెబుతూ, కాలం వెళ్లదీస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే చేస్తున్న అవినీతి, అక్రమాలపై నిలదీస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జనంతోనే మనం గడప గడపకు బీజేపీ కార్యక్రమానికి మద్దతు తెలుపుతున్న నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు బాలరాజు, పోశెట్టి, కౌన్సిలర్ వినోద్, నాయకులు శ్రీధర్, సంతోష్, యోగేష్, వాసు, హరి తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ రద్దు చేయకపోతే కామారెడ్డి అగ్నిగుండంలా మారుతుంది

- గంప, షబ్బీర్, ముజీబ్ ల ఉమ్మడి వెంచర్ల కోసమే కామారెడ్డి మాస్టర్ ప్లాన్ మార్చారు
- రైతుల సమస్యలు చెప్పుకుందాం అని పోతే గంప ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు
- మంత్రి హరీష్ రావు వస్తె రైతుల సమస్యలు చెప్పుకుందాం అంటే రైతులను అరెస్ట్ చేయటం సిగ్గు చేటు
- మాస్టర్ ప్లాన్‌లో నష్టపోతున్న రైతులు చేస్తున్న ఉద్యమానికి బీజేపీ పూర్తి మద్దతు
- అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, కూడా ఉద్యమంలో పాల్గొనాలి
- మున్సిపల్ అధికారులు షబ్బీర్ ఇంటికి ఏ ప్రోటోకాల్ ప్రకారం పోయారు లేక గంప గోవర్ధన్ పంపారా
- బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంఛార్జి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**కామారెడ్డి ప్రభాతవార్త, డిసెంబర్ 22**
కామారెడ్డి మాస్టర్ ప్లాన్ లో భూములు కోల్పోతున్న రైతన్నల కుటుంబాల పట్ల స్థానిక ఎమ్మెల్యే లు, మాజీ మంత్రి వైఖరి మీద, రైతన్నలను కలవని వైద్యశాఖ మంత్రి రైతన్నల అరెస్టుల మీద గురువారం మధ్యాహ్నం 12 గంటలకు బీజేపీ జిల్లా కార్యాలయం లో బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంఛార్జి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంచార్జి కాటిపల్లి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ నవంబర్ 11 న నోటిఫికేషన్ ఇచ్చి నవంబర్ 23 నుంచి అభ్యంతరాలపై దరఖాస్తులు తీసుకుంటున్నారు. ఆగస్ట్ 28 న మాస్టర్ ప్లాన్ వల్ల విలీన గ్రామాల రైతులు నష్టపోతారని మేము ముందే



చెప్పినం అన్నారు. నవంబర్ 23 నుంచి డిసెంబర్ 5 వరకు బాధిత రైతులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. 700 ఎకరాలు రోడ్ల కింద, 1195 ఎకరాలు ఇండస్ట్రియల్ జోన్, 800 ఎకరాలు గ్రీన్ జోన్ కింద భూములు పోతున్నాయి. డిసెంబర్ 5 న మున్సిపల్ ముందు ఆందోళన చేస్తే కౌన్సిల్ లో చేసిన తీర్మానం కాపీని కమిషనర్ ఇచ్చారు. కౌన్సిల్ తీర్మానంలో చైర్మన్ సంతకం లేకుండా ఆమోదిస్తున్నట్టుగా కమిషనర్ ఎలా సంతకం చేస్తారు. తీర్మానం కాపీలో మాత్రం 49 మంది కౌన్సిలర్లు, నలుగురు కో అప్షన్ సభ్యులు మొత్తం 53 మంది సంతకాలు ఉన్నాయి. కౌన్సిలర్లను అడిగితే మాకు తెలియదు అంటున్నారు. 27.03.2021 నాడు సాధారణ సమావేశం రోజున సంతకాలు చేశారు. షబ్బీర్ అలీ, గంప గోవర్ధన్ ల రాజకీయ చరిత్రలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 100 శాతం సభ్యులు హాజరైన సందర్భం ఉందా, ప్రతి సమావేశానికి ఇలాగే సంతకాలు చేస్తూ తీర్మానాలు ఆమోదిస్తున్నారు. ఈ 53 మంది సభ్యులు మాస్టర్ ప్లాన్ విషయం తెలిసే తీర్మానానికి ఆమోదం తెలుపుతూ సంతకాలు చేశారో లేదో 3 రోజుల్లో అంటే సోమవారం లోపు సమాధానం చెప్పాలి అని అన్నారు. ఇళ్లకు వచ్చి సంతకాలు చేస్తే ఎందుకు చేశారు చెప్పాలి. ప్రజల ఆస్తులను అమ్మే ప్రయత్నం చేస్తే కామారెడ్డిలో మీరు ఉండి కూడా వేస్ట్ అన్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు. 2500 మంది రైతులకు సంబంధించిన విషయం ఇది ఇలాంటి దానిని ఎవరు సమర్థించారు అని అన్నారు. 21.03.2021 నాడు తీర్మానం అయితే 27.03.2021 నాడు తీర్మానం ఆమోదం పొందింది. 2022 నవంబర్ 11 నోటిఫికేషన్ ఇచ్చారు. మధ్యలో 17 నెలలు ఏం చేశారు. ఎమ్మెల్యే సురేందర్ మంత్రి కేటీఆర్ కు ఈ నెల 3 న అప్లికేషన్ ఇచ్చారు. 20 నాడు రైతుల వద్దకు వచ్చారు. రైతుల దగ్గరికి రావడానికి ఇంత ఆలస్యం ఎందుకు జరిగిందో తెలపాలన్నారు. ఎవరెవరి మాటలో నమ్మి ధర్నాలు చేస్తే మీకే నష్టం అని ఎమ్మెల్యే చెప్పడంలో అర్థం ఏంటి, మీరు అధికారంలో ఉన్నారు. తలుచుకుంటే 24 గంటల్లో మాస్టర్ ప్లాన్ రద్దు చేయించవచ్చు, నేను మీ స్థానంలో ఉండి ఉంటే గంటలో రద్దు చేయించేవాన్ని అన్నారు. మీ మాట వింటే మీరు బాధ్యతగా ఉంటారా మీరు బాద్యున్ని అని చెప్తే తర్వాత భూములు పోతే ఆ నష్టపోయిన 486 కోట్లు మీరు రైతులకు ఇస్తారా రైతులకు సమాధానం చెప్పాలన్నారు. ఎమ్మెల్యే సురేందర్ ఏమో కేవలం అడ్లూర్ ఎల్లారెడ్డి వాళ్ళను కాపాడుకుంటా అంటాడు, షబ్బీర్ అలీ ఏమో అడ్లూర్ వాళ్ళ భూములు పోకుండా చూస్తా అంటారు. మరి మిగతా గ్రామాల రైతులు ఏం కావాలి, ఇల్చిపూర్, లింగాపూర్, టెక్రియల్, పాత రాజంపేట, దేవునిపల్లి గ్రామాలు కామారెడ్డి నియోజకవర్గం కిందకు రావా, ఒక అడ్లూర్ రైతుల భూములను మాత్రమే కాపాడతారా షబ్బీర్ అలీ, దీన్ని బట్టి చూస్తే ఏ గ్రామ రైతులు మీ దగ్గరికి వస్తే ఆ గ్రామ రైతుల భూములను మీరు కాపాడతారా, రైతుల వద్దకు మీరు వెళ్లి సమస్య పరిష్కరించలేరా. షబ్బీర్ అలీ గారు. 4 నెలల నుంచి మీరేం చేశారు. ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఏమో నిమ్మకు నీరెత్తినట్టు ఉంటారు. సమాధానం చెప్పరు. ఇద్దరు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి రైతులను ఏం చేద్దామని అనుకుంటున్నారు. హైదరాబాద్ పారిశ్రామిక వేత్తలతో మీరు అగ్రిమెంట్ చేసుకున్నది నిజం కాదా. మీ అగ్రిమెంట్ కాపీ నావద్ద ఉంది. ఏం తమాషాగా ఉందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాస్టర్ ప్లాన్ పై మాజీ మంత్రి స్పష్టత తెస్తే ఇక్కడున్న ఎమ్మెల్యే దద్దమ్మనా, 15 సంవత్సరాలుగా అధికారంలో లేని షబ్బీర్ అలీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ తో మాట్లాడతారు. మాస్టర్ ప్లాన్ పై స్పష్టత తెస్తానంటారు, అధికారంలో ఉన్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మున్సిపల్ రాష్ట్ర కమిషనర్ సత్యనారాయణకు ఒక్కమాట చెప్పలేరా, మీరు చెప్తే పనికదా. మీకు చేతకాదా ? రైతులు ఎమ్మెల్యే వద్దకు వెళ్లి మొరపెట్టుకుంటే ఎక్కడ పెట్టమంటారు అని రివర్స్ అడుగుతారు. రైతుల భూములు పోతాయి, రియల్టర్ల భూములు ఒక్క గజం కూడా పోదు, ఇదేనా మీ తీరు ఎమ్మెల్యే గారు. రైతులతో మాట్లాడే సమయం మీకు లేదు. గోవా వెళ్లి ఎంజాయ్ చేసేందుకు సమయం ఉంటుంది. పార్టీలు చేసుకోవడానికి సమయం ఉంటుంది, ఇందుకేనా మీరు ఎమ్మెల్యేగా ఉన్నది. మంత్రి హరీష్ రావు వస్తే పోలీసుల బందోబస్తు మధ్య పర్యటిస్తారు. మీకోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చూడటం కోసం వచ్చారా, లేక ప్రజా సమస్యలు చూడటానికి వచ్చారా మంత్రి, ఉద్యమ సమయంలో పదవుల్లో ఉన్న నాయకులకు గాజులు, బొట్టు, పసుపు, చీరలు పంపించారు కదా, ఇప్పుడు మీకు వందలాది మంది పోలీసులు ఎందుకు, రైతులు మిమ్మల్ని కలిసి సమస్య చెప్పుకోవడానికి వస్తే అరెస్టులు చేయిస్తారా, మంత్రి దృష్టికి సమస్య తీసుకెళ్ళకుండా ఎవరి మాట విని రైతులను అరెస్ట్ చేశారో ఎస్పీ సమాధానం చెప్పాలి. ప్రజా నాయకులను ప్రజలు, రైతులు కలవకూడదా ? కామారెడ్డిలో మంత్రి కాన్వాయి ఎందుకు ఆగమాగం తిరిగింది. బీజేపీ నాయకులు మంత్రిని ఎవరు అడ్డుకోరని పోలీసులకు ముందే చెప్పినం. ఎప్పుడైనా ఏ మంత్రి అయినా కామారెడ్డి రావచ్చు పోవచ్చు. ఒక్క బీజేపీ కార్యకర్త కూడా అడ్డుకోరు. షబ్బీర్ అలీ నా గురువు అని ఎప్పుడైనా నేను చెప్పానా, నా డిఎన్ఏ కాంగ్రెస్ ది ఎలా అవుతుంది. నీ డిఎన్ఏ కాంగ్రెస్ ది అయితే మరీ చంద్రబాబు డిఎన్ఏ, కేసీఆర్, డిఎన్ఏ ఏది, ఆయనకు కేవలం 13.14 ఎకరాలు మాత్రమే భూమి ఉందంటున్నారు. ఆయన కొడుకు పేరు మీద లింగాపూర్ శివారులో 8.26 ఎకరాలు, తమ్ముని కొడుకు సోహెల్ పేరుమీద 4.28 ఎకరాలు ఇలా మీ ఫ్యామిలీ మొత్తానికి 26.31 ఎకరాల భూమి ఉంది. విశ్వేశ్వర డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పాత లక్ష్మణ్ పేరుమీద 50 ఎకరాలు, భవాని అసోసియేట్స్ యాద నాగేశ్వర్ పేరుమీద 50 ఎకరాలు మొత్తం 110 ఎకరాలు ఉంది ఇందులో షబ్బీర్ ఆలీకి 40 ఎకరాలు ఉన్నమాట వాస్తవం కాదా, మాస్టర్ ప్లాన్ విషయంపై గంప గోవర్ధన్, ముజీబ్, షబ్బీర్ అలీ మరికొందరు కలిసి రోడ్ నంబర్ 14 లో గోల్కొండ హోటల్ వద్ద పారిశ్రామిక వేత్తలతో అగ్రిమెంట్ చేసుకున్నది నిజం కాదా, ఈ అగ్రిమెంటులో 50 శాతం వాటా నిజం కాదా, మాస్టర్ ప్లాన్ పై చీఫ్ సెక్రటరీకి మీ పర్సనల్ సెక్రటరీ ద్వారా లెటర్ పంపించే కంటే మిరే వెళ్లి ఇస్తే బాగుండేది కదా షబ్బీర్ అలీ, నాకు నాలుగు సార్లు బి ఫామ్ మీ చేతిమీద ఇవ్వడానికి నువ్వేమైన పార్టీ చీఫ్ వా. మున్సిపల్ ఎన్నికలా సమయంలో కార్యకర్తల నుంచి డబ్బులు తీసుకోవడం తప్పు అన్నందుకు నన్ను దూరం పెట్టారు. తాడ్వాయి జడ్పీ టీసీగా టికెట్ ఇస్తే గెలుస్తాడా అని రవీందర్ రెడ్డితో కుమ్మక్కయ్యారు. జడ్పీ చైర్మన్ గా కావడం వెనక నీ దాయాదక్షిణ్యాలు లేవు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీగా పోటీ సమయంలో 9 మంది ఎమ్మెల్యేలు, ఎంపీగా కవిత అంతా అధికార పార్టీ వాళ్లే ఉన్నప్పుడు ఒక్క నాయకునికి కూడా ఎమ్మె ల్సీగా పోటీ చేసే దమ్ము లేదు. గోల్కొండ హోటల్ లో 2 కోట్లు తీసుకున్నది నిజం కాదా, ఎమ్మెల్సి ఎన్నికల్లో నాకు ఎవడు డబ్బులు ఇచ్చాడో మూడు రోజుల్లో చెప్పాలి.. లేకపోతే వదిలిపెట్టను అన్నారు. నీ వెంట ఉన్న ప్రధాన అనుచరులు టిఆర్ఎస్ పార్టీలో ఎందుకు చేరారు, అప్పుడు నువ్వేం చేసావు. అసెంబ్లి ఎన్నికల్లో ఆరు సార్లు ఓడిపోయావ్. ఏడవ సారి ఓడిపోవడానికి సిద్ధంగా ఉండు షబ్బీర్ అలీ, లేకపోతే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా, సిరిసిల్ల రోడ్డులో మీ ఫామిలీ వాళ్లకు సర్వే నంబర్ 8 లో 5 వేల గజాల స్థలం ఉంది. ఈ ఆస్తి ఎక్కడిది. ఏం కష్టం చేసి సంపాదించావు, రైతుల భూములతో షబ్బీర్ భాయ్, గోవ ర్ధన్ భాయ్ లు రియల్ వ్యాపారం చేస్తున్నారు. 30 ఏళ్లలో మీ ఆస్తులు, మీ సంపాదన, మీ అవినీతిని ప్రజలు గమనిస్తున్నారు.షబ్బీర్ అలీ. ఈ శనివారం రైతులు నిజాంసాగర్ చౌరస్తాలో ధర్నా చేస్తున్నారు. ఈ ధర్నాకు నేనే ముందుంటా నీకు దమ్ముంటే నువ్వు కూడా రా. షబ్బీర్ అలీ ఇంటికి టౌన్ ప్లానింగ్ అధికారి మాస్టర్ ప్లాన్ మ్యాప్ తీసుకుని ఎలా వెళ్లారు. షబ్బీర్ ఆలీకి ఏ హోదా ఉందని వెళ్లారు. గంప గోవర్ధన్ పంపించకపోతే వారం రోజుల్లో వారిపై చర్యలు తీసుకోవాలి. చర్యలు తీసుకోకపోతే షబ్బీర్ అలీ, గంప గోవర్ధన్ ఇద్దరు ఒక్కటే అన్నట్టు అం దరు గమనించ వలసి వస్తుందన్నారు. మున్సిపల్ మంత్రి కేటీఆర్ రైతు లకు అన్యాయం జరిగేలా మాస్టర్ ప్లాన్ చేస్తే ఊరుకోను. రైతులకు అం డగా ఉంటా న్ననారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తెలు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు విపుల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మోటూరి శ్రీకాంత్, కౌన్సిలర్ లు రవి, ప్రవీణ్, శ్రీనివాస్, నరేందర్, నాయకులు భరత్ రమేష్ రెడ్డి, నేహాల్, సంతోష్ రెడ్డి,తదితులున్నారు.


# కనీస మద్దతు ధరల చట్టం వెంటనే అమలు చేయాలి



**రెంజల్ ప్రభతవార్త డిసెంబర్ 22 :**
రైతులు కష్టపడి పండించిన, పంటలకు కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని, వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు రాజేశ్వర్, నాగన్నలు డిమాండ్ చేశారు. రెంజల్ మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా చేపట్టి, తాసిల్దార్ రామచందర్ కు వినతి పత్రాలు అందజేశారు. స్వామినాథన్ కమిషన్ చట్టాన్ని వెంటనే అమలు చేసి, రైతులకు నిర్ణయం ధరలను కేటాయించాలన్నారు. రైతుల అప్పులను రద్దుచేసి, నూతన అప్పులు ఇచ్చి, రైతు సమస్యలను ,మార్కెట్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పోడు భూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ధరణిలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించి, కబ్జా కాలం యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఓడ్డన్న, నసీర్, నాయకులు గంగాధర్ ,పెద్దలు, పోశెట్టి, గంగాధర్, సాయిలు, జబ్బర్ ,గోపాల్, తదితరులు ఉన్నారు.

# ఎరాజ్ పల్లి పాఠశాలలో గణిత దినోత్సవం

**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**
బోధన్ మండలం ఎరాజ్ పల్లి గ్రామంలో గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గురువారం గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు గణిత, క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాగయ్య, విజయలక్ష్మి, అనిత, కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.



# తపాల శాఖ ద్వారా వైకుంఠ ఏకాదశి అంతరాలయం ప్రత్యేక అర్చన సేవలు

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**
ఆర్మూర్ పట్టణంలో 02-01-2023 న ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్ని వైష్ణవ దేవాలయాల్లో ఉత్తర ద్వారము ద్వారా భగవంతుణ్ణి దర్శనము చేసుకునే అవకాశం భక్తులకు కలుగుతుంది.తేది:02-01-2023 రోజున అంతరాలయ దర్శనం కానీ అంత రాలయంలో అర్చన సేవలు వైష్ణవ దేవా లయాల్లో అవకాశం ఉండదు.కావున తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మరియు తపాల శాఖ సౌజ న్యంతో మన తెలంగాణ తపాలా సర్కిల్ 02-01-2023 వైకుంఠ ఏకాదశి పర్వదినం సంద ర్భంగా అంతరాలయంలో అర్చన సేవను భక్తు లకు యాదాద్రి లక్ష్మీ నరసింహా స్వామి వారి దేవా లయం, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవా లయం, ధర్మపురి లక్ష్మీ నరసింహ



స్వామి వారి దేవాలయాల్లో కేవలం ? 210 రూపాయలకే భక్తులకు ప్రత్యేక అర్చన సేవలో భాగంగా 1.పసుపు 2.కుంకుమ 3.మిస్త్రి 4.కిస్మిస్ ,కాజు 5.అక్షింతలు 6.దేవుని లామినేషన్ ఫోటో (జేబు సైజు) తపాల శాఖ పోస్ట్ ద్వారా భక్తుల ఇంటి అడ్రస్ కు పంపబడును.ఈ అవకాశం తేదీ 31-12-2022 వరకు అందుబాటులో ఉంటుంది.కావున ఇట్టి వైకుంఠ ఏకాదశి అంతరాలయం ప్రత్యేక అర్చన సేవల సదవకాశాన్ని ప్రజలందరూ తమ సమీప తపాలా శాఖ కార్యాలయం దా ్వరా సద్వినియోగం చేసుకోగలరని ఆర్మూర్ , నిజామాబాద్ తపాల శాఖ సహాయ పర్య వేక్షకురాలు యాపరు సురేఖ ప్రకటన లో తెలియజేశారు.

# నాగరాజా కిందకు దిగవయ్య

**మద్నూర్ ప్రభాతవార్త**
మద్నూర్ మండలం లోని పెద్ద ఎక్లర గ్రామంలో కుంట వద్ద వింత ఘటన చోటు చేసుకుంది.. విద్యుత్ కష్టాలు తీర్చ డానికి అన్నట్లుగా ఏకం గా రెండు పాములు విద్యుత్ స్తంభం పైన



దర్శనమిచ్చాయి. కొద్దీ సేపటికి ఒక పాము చనిపోగా, ఒక పాము ని స్థానికులు కాపాడారు. ఈ చిత్రాన్ని కర్శకులు ఆసక్తిగా చరవాణిలో బంధించారు.

# ఆయిల్ ఫామ్ సాగును పరిశీలించిన హరీష్ షిండే

**మద్నూర్ ప్రభాతవార్త**
మద్నూర్ మండలంలోని సోమూరు గ్రామానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర యువ నాయకులు హరీష్ షిండే , సోమూరు సర్పంచ్ మరియు యువ నాయకులైనంటువంటి సచిన్ పటేల్ యొక్క పొలాన్ని సందర్శించి అక్కడ ఉన్న పంట పొలాల్లో ఉన్న ఫామ్ ఆయిల్ మొక్కలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పంట మార్పిడి పద్ధతిని అవలంభించాలని రైతులకు సూచించారు. వారితో పాటు బిచ్కుంద మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేష్ గొండ, జుక్కల్ యూత్ ప్రెసిడెంట్ పాకలి శ్రీనివాస్, జుక్కల్ ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బాను గౌడ్, మరియు మద్నూర్ యువ నాయకులు మహేష్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# వెంకట సాయి స్కూల్లో మ్యాథ్స్ ఎగ్జిబిషన్

**నస్రుల్లాబాద్ డిసెంబర్ 22 (ప్రభాతవార్త)**
నసురుల్లాబాద్ మండలంలోని వెంకట్ సాయి స్కూల్లో మ్యాథ్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు పిల్లలకు సంబంధించిన మ్యాథ్స్ విజ్ఞాన ప్రదర్శనను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చూసి ఆనందం హర్షం వ్యక్తం చేశారు స్కూల్ ఉపా ధ్యాయులను అభినందించారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సి పాల్ శివ ఇన్చార్జి హరీష్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యా ర్థులు చదువులో దృష్టి సారిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారికి తల్లిదండ్రులు కూడా సహకరించాలని తెలిపారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**రెంజల్ ప్రభాతవార్తా డిసెంబర్ 22 :**
రెంజల్ మండలంలోని పేపర్ మిల్ గ్రామానికి చెందిన బాధితుడికి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు అవేజ్ ఖాన్ అందజేశారు. గురువారం గ్రామంకి చెందినటువంట అసరా బేగం అలీ ఖాన్ కుటుంబానికి, సీఎం సహాయనిధి నుండి మంజూరైనటువంటి 60 వేల రూపాయల చెక్కును అంద జేశారు. నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి నుండి ఆర్థికంగా ఆదుకుంటూ వారి కుటుంబంలోకి ఆసరాగా నిలవడం జరుగుతుందని వారన్నారు. సహాయనిధికి మంజూరుకు కృషి చేసినటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్, బోధన్ ఎమ్మెల్యే షకీల్ కు, ఎమ్మెల్సీ కవితకు కుటుంబం మరియు గ్రామ నాయకులు కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోలత్ ఖాన్, శ్రీకాంత్, కుద్రుత్, సులేమాన్ తదితరులు ఉన్నారు.

# బిఎస్పీ మండల అధ్యక్షునిగా గంగల రవీందర్



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండలంలో గ్రామ గ్రామాన బీఎస్పీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టంగి బాలరాజు జిల్లా కోశాధికారి హరిలాల్ సూచించారు. గురువారం మండల కేంద్రంలో బీఎస్పీ మండల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మండల బీఎస్పీ పార్టీ అధ్యక్షులుగా గంగల రవీందర్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రాజలింగం,పార్టీ కార్యకర్తలు అశోక్ ,జీవన్, వేణు తదితరు పాల్గొన్నారు.

# సామూహిక మండల పడిపూజ మహోత్సవం

**బిచ్కుంద ప్రభాతవార్త**
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి సామూహిక మండల పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. ఈ పడిపూజ కార్యక్రమంలో జిల్లా లోని వివిధ సన్నిదానం స్వాములు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఉదయం గణపతి హోమం తో ప్రారంభం అయి మధ్యాహ్నం భిక్ష రాత్రికి పడిపూజ మరియు తీర్థ ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఉదయం స్వామి వారి శోభా యాత్ర ను గ్రామం లోని విధులలో ఊరేగింపుగా నిర్వహించారు. పడిపూజ నిమిత్తం ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని మండలాల ప్రజలు, పిల్లలు, పెద్దలు, అయ్యప్ప స్వాములు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**
ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం కల్దుర్కి గ్రామ ప్రజలు బోధన్ తహసీల్దార్ వరప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా బోధన్ మండలం కల్దుర్కి గ్రామం మీదుగా రాత్రి వేళల్లో పెద్ద ఎత్తున ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా అక్రమ ఇసుక రవాణ యథేచ్ఛగా కొనసాగుతుందని, ఇసుక అక్రమ రవాణాను అరికట్టాల్సింది పోయి గ్రామ రెవెన్యూ సిబ్బంది చూసి చూడనట్లు వదిలేస్తున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇసుక అక్రమ రవాణా ను అరికట్టక పోతే తహసీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా, శివకుమార్, భాస్కర్, శేఖర్, గంగాకిషన్ ఉన్నారు.